
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి : 1 | సంచిక : 176 | హైదరాబాద్ | గురువారం | 07.03.2024 | పేజీలు : 8 | రూ 4/-

# ఆన్ లైన్‌లో 'రైతు నేస్తం'

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

### కలిసికట్టుగా కరువును ఎదుర్కుందాం
### ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది



తెలంగాణవీణ,హైదరాబాద్

కరువు వచ్చినా.. ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయని, కలిసికట్టుగా కరువును ఎదుర్కుందామని సీఎం పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని , అందుకే అన్ని ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ ప్రాంతంలోని రైతులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. రైతులందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎండాకాలంలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన అవసరముందని, అందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఉదయం తన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, కమిషనర్ రఘునందనరావు, డైరెక్టర్ గోపి, రైతు సంఘాల ప్రతినిధులు సుంకెట అన్వేష్ రెడ్డి, నల్లమాల వెంకటేశ్వరరావు, వై వెంకటేశ్వరరావు సచివాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తాము పండిస్తున్న పంటల ద్వారా లాభాలు సాధిస్తున్న తీరును వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదిక లకు వీడియో కాన్ఫరెన్స్ అను సంధానం చేసి నేరుగా రైతుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా ప్రయోగాత్మకంగా 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ.97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. దీంతో రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకుంటుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు అధునాతన మెలకువలను ఎప్పటికప్పుడు వారికి అందిస్తుంది. ఆదర్శ రైతుల తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేందుకు వీలు కల్పిస్తుంది. వీడియో కాన్ఫరెన్స్ లో చేపట్టిన ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రతి సీజన్లో రైతులు ఎదుర్కునే సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు వాళ్లకు సలహాలు సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళ్లాలని, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకోవాలనే ఆలోచనతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రైతులతో కలిసి మెలిసి భవిష్యత్ కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. విత్తనాలు, ఎరువులు, ఏ పంట వేయాలనేది మొదలు పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునేంత వరకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కాకుండా లాభసాటి ధర రావాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతులకు విత్తనాలు అందుబాటులోకి తీసుకురావటం, ఐకేపీ సెంటర్లు, మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలన్నీ చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి మిర్చీ పంటలకే పరిమితం కావద్దని రైతులకు సీఎం సూచించారు. ఇతర పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. తక్కువ నీళ్లతో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, ఎక్కువ లాభాలు వచ్చేలా పంటలను ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, దీంతో తమ సమస్యలను సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రస్తుతం 110 సెంటర్లలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల భీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని అన్నారు. రైతులు ధీమాగా బతికేందుకు వీలుగా పంటల బీమా పని చేస్తుందని చెప్పారు. పంట పెట్టుబడి పెట్టినప్పటి నుంచి కరువు వచ్చినా, వరద వచ్చినా నష్టపరిహారం అందుతుందని, రైతులు పెట్టిన పెట్టుబడి వారికి తిరిగి వస్తుందని అన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.

# రేవంత్ 100 రోజుల పాలనలో ఏముంది..?

## ప్రశ్నించిన హరీశ్‌రావు

తెలంగాణవీణ,హైదరాబాద్



వందరోజుల పాలన చూసి ఓటేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాయని.. ఈ వంద రోజుల పాలనలో ఏముందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన బుధవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో పెన్నులు గన్నులయ్యాయని.. తాము అధికారంలో ఉన్న సమయంలో ఉన్నప్పుడు పరిస్థితి ఇలా ఉండేదా? అంటూ ప్రశ్నించారు. జర్నలిస్టులు సచివాలయంలో అన్ని ఫ్లోర్లు స్వేచ్ఛగా తిరిగేవారని.. ప్రస్తుతం సచివాలయంలో విలేకరులకు ఎందుకు స్వేచ్ఛ లేదని హరీశ్‌రావు నిలదీశారు. నిధుల దుర్వినియోగమని చెప్పినవారు ఆరుగురిని పీఆర్వోలుగా ఎందుకు పెట్టుకున్నారన్నారు.సీఎం తమ వందరోజు పాలన చూసి ఓటేయాలంటున్నారని.. ఈ పాలనలో ఏముందని ప్రశ్నించారు. వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ మోదీకి లవ్ లెటర్ రాశారని విమర్శలు గుప్పించారు. రేవంత్ ప్రజలనే కాదు.. కాంగ్రెస్‌ను కూడా మోసం చేస్తున్నారన్నారు. మళ్లీ ప్రధాని అవుతారన్నట్లు రేవంత్ మాట్లాడారని.. కాంగ్రెస్ గెలవదని రేవంత్ చెప్పకనే చెప్పారన్న హరీశ్‌రావు.. గుజరాత్ మోడల్ నిరంకుశమని రాహుల్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. అయితే, రేవంత్ మాత్రం గుజరాత్ మోడల్ కావాలంటున్నారని.. గుజరాత్ మోడల్ ఫెయిల్ అంటూనే అదే మోడల్ కావాలంటున్నారని ఆరోపించారు.పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని.. అలాంటప్పుడు మోదీని ఎందుకు అంత పొగడడమని ప్రశ్నించారు. మూడు నెలల పాలనలో రేవంత్‌రెడ్డి అటు ప్రజలను.. ఇటు కాంగ్రెస్ పార్టీని సైతం మోసం చేస్తున్నారన్నారు. వంద రోజుల పాలనలో ఏం చేశారని ఓటువేయాలన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. కనీసం బడ్జెట్‌లోనూ రైతు రుణమాఫీ నిధుల కేటాయింపులు లేవన్నారు. రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ఇంత వరకు ఇవ్వలేదన్నారు. వచ్చే యాసంగికైనా రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరువొచ్చిందన్నారు. ట్యాంకర్ల ద్వారా వరిపంటకు నీళ్లుపోయాల్సిన దుస్థితి ఎదురైందన్నారు. తాము అధికారంలోకి వస్తే రూ.4వేల పింఛన్లు ఇస్తామన్నారని.. కనీసం రూ.2వేల పింఛన్‌ను నెలనెలా ఇవ్వడం లేదని.. ఒక నెల ఎగొట్టారని విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో 13హామీలు ఉన్నాయని.. అవన్నీ అమలయ్యేది ఎప్పుడు? అని ప్రశ్నించారు. మహిళలను మహాలక్ష్మిలను చేస్తామన్నారని.. మరి ఏమైందని ప్రశ్నించారు. ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని చెప్పి.. ఇప్పుడు రక్తంపిండి వసూలు చేస్తున్నారన్నారు.నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని ఊసెత్తడం లేదని.. ఆటో అన్నలకు రూ.12వేలు ఇస్తామని చెప్పారని.. ఎందరో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ రూ.16వేలకోట్లు అప్పులు చేశారని.. ఇంకా అప్పు కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఫ్లోర్లలో ఉండే కుటుంబానికి అన్ని మీటర్లకు ఉచిత విద్యుత్ అమలులో లేదని.. మరి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అవుతాడన్నప్పు.. మోదీ సహకారం ఎందుకు కావాలని అడుగుతారన్నారు. బీజేపీ పార్టీ తమ ఎంపీలను లాగేసుకుంటుందని మండిపడ్డారు.

# రోడ్డు ప్రాజెక్టుల అనుమతులపై వివిధ శాఖలతో అటవీ శాఖ అధికారుల సమావేశం

### రోడ్ల అనుమతుల్లో వేగం పెంచాలని, ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని తెలిపిన అటవీశాఖ

తెలంగాణవీణ,హైదరాబాద్



రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యంతో పాటు, వివిధ జాతీయ రహదారుల నిర్మాణంలో వేగం పెంచేందుకు సంబంధిత శాఖలు వేగంగా, పారదర్శకంగా స్పందించాలని అటవీశాఖ కోరింది. అన్ని గ్రామాలకు కనెక్టివిటీని పెంచటం, మంజూరైన వివిధ రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఇటీవల సమావేశంలో సూచించారు. ఈ మేరకు సంబంధిత శాఖలైన పంచాయితీ రాజ్, రోడ్లు భవనాలు, నేషనల్ హైవేస్ అధికారులతో పీసీసీఎఫ్ (అటవీ అనుమతులు) ఎం.సీ. పర్గెయిన్ అరణ్యభవన్ లో సమావేశం అయ్యారు. కేంద్ర అటవీశాఖ తరపున రీజనల్ ఆఫీసర్ (చెన్నై) త్రినాథ్ కుమార్ సమావేశానికి హాజరై అటవీ అనుమతుల విధానంలో పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. మొత్తం 157 రోడ్లకు సంబంధించిన అనుమతులు, ప్రస్తుత పురోగతి, కార్యాచరణపై ఆయా శాఖల అధికారులతో అటవీ శాఖ చర్చించింది. ఇందులో పంచాయితీ రాజ్ పరిధిలో 36, పీఎం గ్రామ సడక్ యోజన 40, జాతీయ రహదారులు 5, ఆర్ అండ్ బీ 5, జాతీయ రహదారులు మంత్రిత్వ శాఖ 19, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఫేజ్ రెండులో 32, ఫేజ్ మూడులో 21 రహదారులకు సంబంధించిన సమీక్ష జరిగింది. ప్రస్తుతం రహదారులకు అటవీ అనుమతుల ప్రక్రియ అంతా అన్ లైన్ లో జరుగుతున్నందున సంబంధిత డాక్యుమెంట్లు, అనుబంధ విషయాలు అప్ లోడ్ విధానం, ప్రత్యామ్నాయ భూమి గుర్తింపు, అటవీశాఖకు బదిలీ విధానంపై ప్రధానంగా చర్చజరిగింది. రక్షిత అటవీ ప్రాంతాల్లో వచ్చిన ప్రతిపాదనలపై సంబంధిత జిల్లా అటవీ శాఖ అధికారి క్షేత్ర స్థాయి పరిశీలన, వన్యప్రాణుల రక్షణ చర్యలను సమీక్షించిన తర్వాతే అనుమతుల ప్రక్రియను ప్రారంభించాలని ఉన్నతాధికారులు తెలిపారు. అప్పటిదాకా పనులను ప్రారంభించకుండా చూడాలని తెలిపారు. మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, భూపాలపల్లి, వికారాబాద్, రంగారెడ్డి, అదిలాబాద్, ములుగు జిల్లాలకు చెందిన అటవీ, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బీ అధికారులతో పాటు, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు గణపతి రెడ్డి, సంజీవరావులతో పాటు బీ. సతీష్, మోహన్ నాయక్, తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి ని వాసంలో కలిసిన బీఆరెస్ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప...



## ఓయూ ఆర్ట్స్ కాలేజ్ తెలుగు శాఖ హెడ్ ప్రొ.కమలాకర్ శర్మ



## 6వ బెటాలియన్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



## ధరణి స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక అల



# నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలి







# పట్టాలిచ్చిన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి



# చలో విసి..... విజయవంతం



# భద్రాద్రి జిల్లాలో ఉమెన్స్ గిల్డ్ ఆవిర్భావం

[illegible]






## ఎండల పట్ల మొక్కలను జాగ్రత్తగా చూడాలి



[illegible]

# రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

[illegible]





## ప్రజా పాలనలో పేదోళ్ల సొంతింటి కల సాకారం

* ఐదో గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఈ నెల 11న శ్రీకారం
* పేదవాడి సొంతింటి కల "ఇందిరమ్మ పథకం"
* ఈ ఏడాది 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
* ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం
* రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణవీణ,హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తుండగా ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.హామీలు ఇవ్వడమే కాదు ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలో అమలు చేయడమే ఇందిరమ్మ రాజ్యమని, ముఖ్యంగా పేదవాడికి సొంత ఇల్లు ఒక కల... అది నెరవేరితే పేదవాడి ఇంట పండుగే అని అన్నారు.నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారని, ప్రజల అవసరాలను ఆశలను గత ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుందని విమర్శించారు. కానీ మా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు. బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రిగారు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మునిసిపల్ కమీషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.పేదవారి సొంతింటి కల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు సాకారం కాబోతున్నదని మంత్రిగారు సంతోషం వ్యక్తం చేశారు.

## పాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని

### [illegible] విజయ డైరీ ముందు పాడి రైతుల ఆందోళన...

[illegible]



## డబ్ల్యూఈఐఎక్స్ఎల్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మధ్య అద్భుతమైన భాగస్వామ్యం..

[illegible]



## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలి



## ఆపన్న హస్తం అందించిన క్లాస్ మేట్స్ కుటుంబానికి 20 వేల నగదు 50 కిలోల బియ్యం అందజేత




## ఘనంగా బీఆర్ఎస్ నేత కొంపల్లి రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



# ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ భరోసా

- 135 మంది లబ్దిదారులకు రూ. 1.35కోట్ల విలువగల చెక్కుల పంపిణీ





## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని విమర్శిస్తే నాలుక కోస్తా...



## రాజ్యాంగాన్ని మార్చాలని చెప్పిన కేసీఆర్‌తో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పొత్తు సిగ్గుచేటు



# ప్రజల అవసరాలు అనుగుణంగా అభివృద్ధి పనులు



## విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయాలి



## “ఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క వాణిజ్య విభాగం ప్రజా సేవకు 28 మంది అధ్యాపకుల మార్గాన్ని ప్రశంసించింది”



## ఓయు ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్(టీఎస్‌పీ) ఆవిర్భావం



## ఫలితాలు వెంటనే విడుదల చేయాలి

- ఆయుష్ డాక్టర్ల సంఘం డిమాండ్



## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు..




## అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యేతో కలిసి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



## ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించటంలో ఎప్పుడు ముందుంటా, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



## ఫ్రెండ్స్ అండ్.. ఫుడ్ కోర్ట్ సెంటర్ ప్రారంభోత్సవంలో తుంగతుర్తి రవి




## ఎల్ఆర్ఎస్‌పై మాట తప్పి.. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..



## కాలనీల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు



## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.కుమారి అర్జున్ రావు



## మల్కాజ్గిరి ఎంపీగా ఈటల రాజేందర్ గెలవాలని రాజన్న సన్నిధిలో పూజా... బీజేవైఎం నేత నాంపల్లి అశోక్



## స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాణ ప్రతిష్ఠ ప్రారంభోత్సవములో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




### పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు

9052522626, 9052522727



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..



# ఏపీ మహిళల అకౌంట్‌లలోకి డబ్బులు..

» ఏపీలో మహిళల అకౌంట్‌లలోకి డబ్బులు
» అనకాపల్లి జిల్లాలో సీఎం షెడ్యూల్ ఇలా
» వరుసగా నాలుగో విడత చేయూత నిధులు

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :**

ఏపీలో మహిళలకు సంబంధించిన మరో పథకానికి సంబంధించిన డబ్బుల్ని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విడుదల చేయనున్నారు. గురువారం (మార్చి 07న) అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. వైఎస్సార్ చేయూత నాలుగో విడత నిధులను సీఎం విడుదల చేయనున్నారు.సీఎం ప్రత్యేక విమానంలో ఉదయం 10.20 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వస్తారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.45 గంటలకు కశింకోట మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. స్థానిక ప్రజాప్రతినిధులతో 10 నిమిషాల పాటు ముచ్చటిస్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన ప్రయాణించి 11.15 గంటలకు పిసినికాడ వద్ద గల సభావేదిక వద్దకు చేరుకుంటారు.11.20 గంటలకు వేదికపై మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. 11.40 గంటల నుంచి 12.40 గంటల వరకు గంట పాటు సీఎం ప్రసంగిస్తారు. అనంతరం వైఎస్సార్ చేయూత చివరి విడత నిధుల పంపిణీని బటన్ నొక్కి ప్రారంభిస్తారు. మహిళామార్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం చేస్తారు. మధ్యాహ్నం 12.55 గంటలకు బయలుదేరి కశింకోటలో హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. గంటసేపు ప్రజాప్రతినిధులతో ముచ్చటించిన అనంతరం 2.10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 2.35 గంటలకు విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు తిరుగుపయనమవుతారు. వైఎస్సార్ చేయూత పథకంలో లబ్ధిదారులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏడాదికి రూ.18,750 ఇస్తున్నారు. ఇప్పటికే మూడు విడతలుగా నిధులు విడుదల చేయగా.. ఇప్పుడు చివరి విడత నిధులను జమ చేస్తున్నారు. ఈ చేయూత పథకం కింద మొత్తం 31 లక్షల 23 వేల 466 మంది మహిళలు లబ్ధిదారులుగా ఉండగా.. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రూ.14, 129 కోట్లు అందించారు. ఏపీలో ఎన్నికల వేళ వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు వైఎస్ జగన్ పేరుతో నిధులతో పాటు లేఖల్ని వాలంటీర్లు అందిస్తారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించి 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయసున్న మహిళలు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఆధార్ కార్డ్, తెల్ల రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ ఉండాలి. గ్రామీణ ప్రాంతంలో ఆదాయం రూ.10వేలు, పట్టణ ప్రాంతంలో అయితే రూ.12వేలకు మించకూడదు. అంతేకాదు మొత్తం కుటుంబానికి 3 ఎకరాల మాగాణి లేదా 10 ఎకరాల మెట్ట లేదా మాగాణి మెట్ట కలిపి పది ఎకరాలకు మించకూడదు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి పించన్ తీసుకునేవారు కూడా అర్హులు కాలేదు. ఇంటి కరెంట్ వినియోగ బిల్ సరాసరి 300 యూనిట్లకు లోబడి ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో ఎవరికైనా 750 చదరపు గజాలలోపు ఉండాలి. ఆదాయపు పన్ను చెల్లించేవారు.. ఫోర్ వీలర్ ఉన్నవాళ్లు అనర్హులు. ఈ ఏడాదికి సంబంధించిన కొత్త దరఖాస్తుల ప్రక్రియ గతేడాది డిసెంబర్‌లోనే పూర్తైంది. వెరిఫికేషన్ ప్రక్రియ కూడా డిసెంబర్‌లోనే పూర్తి చేశారు.



# వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం.. జాతికి అంకితం చేసిన సీఎం జగన్

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :**

దశాబ్దాల కల నెరవేరింది. మూడు జిల్లాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన పూల వెంకటసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ ప్రారంభించారు. ప్రాజెక్టులోభాగంగా నిర్మించిన రెండు టన్నెళ్లను వైఎస్ జగన్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం సభలో మాట్లాడిన వైఎస్ జగన్.. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయన కొడుకుగా తాను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అంటూ వ్యాఖ్యానించారు."ఎన్నో దశాబ్దాలుగా కలలుగన్న మన స్వప్నాన్ని మన కళ్ల ఎదుటే ఈరోజు పూర్తైంది. ఆ టన్నెల్ లో ప్రయాణం చేస్తున్నప్పుడు చాలా సంతోషంగా అనిపించింది.దేవుడు ఇంతటి అదృష్టాన్ని నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటాను. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత, కరువు పీడిత మెట్ట ప్రాంత ప్రజలను, వారి దాహార్తిని తీర్చడమే కాకుండా.. సాగునీరు కూడా అందించే గొప్ప కార్యక్రమం ఈ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టును అప్పట్లో నాన్నగారు, దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు శంకుస్థాపన చేసి మొదలు పెడితే.. ఈరోజు ఆయన కొడుకుగా రెండు టన్నెళ్లను జాతికి అంకితం చేయడం నిజంగా ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏముంది" అని జగన్ అభిప్రాయపడ్డారు.వెలిగొండ ప్రాజెక్టును 2004లో జలయజ్ఞంలో భాగంగా వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారు.2005 అక్టోబరులో శిలాఫలకం వేసి పనులు ప్రారంభించారు. సహజ సిద్ధంగా ఏర్పడిన కొండల నడుమ ఉన్న సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద మూడు వాటర్ స్టోరేజ్ పాయింట్ల వద్ద కాంక్రీట్ డ్యాముల నిర్మాణం చేశారు. శ్రీశైలంలోని కృష్ణా జలాలను తరలించేందుకు నల్లమల భూగర్భంలో దోర్నాల మండలం కొత్తూరు నుంచి కొల్లంవాగు వరకు 18 కి.మీ మేర రెండు సొరంగాలను తవ్వాలని నిర్ణయించారు. అందులో మొదటి సొరంగం నిర్మాణాన్ని 2021 జనవరి 13న పూర్తిచేస్తే, రెండో సొరంగం పనులు ఇటీవలే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాలోని 23 మండలాలు, నెల్లూరు జిల్లాలోని 5 మండలాలు, కడప జిల్లాలోని 2 మండలాలు కలిపి 30 మండలాల్లోని 15.25 లక్షల మందికి తాగునీరు, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.మరోవైపు వచ్చే ఖరీఫ్‌లో శ్రీశైలం నుంచి నల్లమల సాగర్‌కు నీళ్లు తీసుకొచ్చి, నల్లమల సాగర్‌ను నింపనున్నారు. శ్రీశైలంలో 840 అడుగులు దాటిన వెంటనే.. రోజుకో టీఎంసీ నీటిని ఈ రెండు సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు తరలించనున్నారు. ఇక దాదాపు 3 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న మొదటి టన్నెల్, 8,500 క్యూసెక్కుల కెపాసిటీతో రెండో టన్నెల్ పూర్తయిందన్న సీఎం జగన్.. ఈ జూలై– ఆగస్టులో నీళ్లు నింపే సమయానికి.. మరో 1200 కోట్లు ఖర్చు చేసి ఎల్ఏ, ఆర్అండ్ఆర్ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం చేసిన మూడు నెలల్లోనే ఈ పని పూర్తిచేసి నీళ్లు నింపుతామని ప్రకటించారు.ఈ ప్రాజెక్టు వల్ల ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకన్నింటికీ మంచి జరుగుతుందని తెలిసినా, టన్నెళ్లు పూర్తి చేయడంలో చంద్రబాబు హయాంలో నత్తనడకన పనులు జరిగాయని జగన్ విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టులోని రెండు టన్నెళ్లు.. ఒక్కొక్కటీ 18.8 కి.మీ. పొడవు ఉన్నాయి.ఇందులో 2004 నుంచి 2014 వరకు దాదాపు 20 కి.మీ. నిర్మాణం పూర్తయ్యాయి. ఆ తర్వాత 2014 నుంచి 2019 వరకూ 6.6 కి.మీ. నిర్మాణం జరిగింది. మిగిలిన 11 కి.మీ. టన్నెళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన జగన్ ప్రభుత్వం.. బుధవారం జాతికి అంకితం చేసింది.



# జగన్ ప్రభుత్వంపై వైఎస్ షర్మిల విసుర్లు

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :**

జగన్ ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ధ్వజమెత్తారు. విశాఖ విషయంలో జగన్ ప్రభుత్వం విధానాలను ఈ సందర్భంగా ఆమె తప్పుబట్టారు. పరిపాలన రాజధానిలో పాలన మొదలు పెట్టడానికి ఇన్నాళ్లు ఏం అడ్డొచ్చింది? అని ప్రశ్నించారు. పరిపాలన రాజధాని అని చెప్పి విశాఖ ప్రజలను మూడేళ్లుగా మోసం చేయడం మీ చేతకాని కమిట్మెంట్ అంటూ మండిపడ్డారు. ఐటీ హిల్స్ నుంచి దిగ్గజ కంపెనీలు వెళ్లిపోతున్నా చూస్తూ ఉండటం మీ రోడ్ మ్యాప్ అని విమర్శించారు.



ఆంధ్రుల తలమానికమైన వైజాగ్ స్టీల్‌ను కేంద్రం అమ్మేస్తుంటే ప్రేక్షక పాత్ర వహించడం మీ విజన్ అంటూ దుయ్యబట్టారు. రైల్వే జోన్ పట్టాలు ఎక్కకపోయినా మౌనం వహించడం మీకు ప్రాక్టికల్ అని షర్మిల ఫైర్ అయ్యారు. గుట్టల్ని కొట్టడం, పోర్టులను అమ్మడం, భూములను మింగడం ఇదే విశాఖపై వైసీపీ విజన్ అని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎన్నికల ముందు జగన్ ప్రభుత్వం 10 ఏళ్ల వ్యూహాల పేరుతో కొత్త నాటకాలు ఆడుతోందని అన్నారు.

# జగన్ పై గంటా సెటైర్లు

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :**

మళ్లీ గెలిచి విశాఖలోనే సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సెటైర్లు వేశారు. జగన్ మళ్లీ గెలిచేది లేదు. ప్రమాణస్వీకారం చేసేదీ ఉండదని ఎద్దేవా చేశారు. బుధవారం తన నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడిన గంటా శ్రీనివాసరావు.. వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విశాఖ నా కలల రాజధాని అని చెప్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి .. అభివృద్ధి మాటేమో కానీ, ఇక్కడున్న భూములను తాకట్టు పెట్టారని గంటా ఆరోపించారు. వైజాగ్‌లో 128 ఎకరాల ప్రభుత్వ భూమిని తాకట్టుపెట్టారనీ.. సచివాలయాన్నే తాకట్టుపెట్టిన వైసీపీ సర్కారుకు ఇదేమీ పెద్ద విషయం కాదని సెటైర్లు వేశారు.ఉగాది పండుగకు వైజాగ్ వస్తామని చెప్పి.. ఇప్పుడు గెలిచాకా వస్తామని చెప్పడం ఎంత వరకూ కరెక్ట్ అని గంటా ప్రశ్నించారు. విజన్ వైజాగ్ డాక్యుమెంట్ రిలీజ్ చేసిన జగన్‌కు.. విశాఖ మీద చిత్తశుద్ధి ఉంటే ఇన్నిరోజులు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆఖర్లో ఇలా చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. ఇక వైసీపీ గురించి విశాఖ ప్రజలకు బాగా తెలుసన్న గంటా శ్రీనివాసరావు.. అందుకే 2014లో వైఎస్ విజయమ్మను ఓడించారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లోనూ విశాఖలోని నాలుగు స్థానాలలో వైసీపీ ఓడిపోయిందని అన్నారు. ఆఖరికి ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఓడిపోయారన్న గంటా.. ఇవన్నీ గమనిస్తే వైసీపీకి విశాఖలో ఎంత విలువ ఉందో తెలుస్తుందంటూ ఎద్దేవా చేశారు.విశాఖలో ఫ్లోటింగ్ బ్రిడ్జి, బస్ బేల నిర్మాణాల్లో వైసీపీ శక్తి తెలిసిపోయిందని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. విశాఖపట్నంలో 17 హెలిప్యాడ్‌లు తప్ప ఎలాంటి నిర్మాణాలు చేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఐటీ హబ్‌ను ఆపేసిన మీరు.. ఇంకేం అభివృద్ధి చేస్తారని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తే.. వైసీపీ ప్రభుత్వం రాగానే అడ్డుపడి నిలిపివేసిందని మండిపడ్డారు. 24 విద్యాసంస్థలకు తాము రాజధానిలో భూములు అందిస్తే.. ప్రస్తుతం రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. 2024 ఎన్నికలే వైసీపీకి చివరి ఎన్నికలని చెప్పిన గంటా శ్రీనివాసరావు.. వచ్చే ఎన్నికల్లో గెలిచి టీడీపీ, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో వైసీపీ అనే పార్టీ ఉందనే విషయం చరిత్రలో చెప్పుకోవడమే తప్ప.. ఆ పార్టీకి పుట్టగతులు ఉండవని గంటా తీవ్రవ్యాఖ్యలు చేశారు.



# ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**తెలంగాణ వీణ,పోలవరం :**

ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎండి మధాని హెచ్చరించారు. మంగళవారం పోలవరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆటో కార్ యూనియన్ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఏ ఇన్స్పెక్టర్ కెవి శివప్రసాద్ మాటాడుతూ ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని అలాంటి సందర్భాలలో ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ,తమకు అనమతించిన పరిధి వరకే ఆటోలను నడపాలని, పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికుల్ని ఎక్కించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు షేక్ షేహింషా భాషా, కార్ యూనియన్ నాయకులు రాచమల్ల రాజేష్ ఆటో కార్ డ్రైవర్లు పాల్గొన్నారు.



# రిలయన్స్ జియో నుంచి మరో అద్భుతం..

**తెలంగాణ వీణ, జనరల్ :**

5జీ టెక్నాలజీ భవిష్యత్తును శాసించనుంది. ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఇంటర్నెట్ కంటే మరింత వేగంగా అందించేలా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్స్ వస్తువులు 5జీ టెక్నాలజీకి అనువుగా పనిచేయాల్సి ఉంటుంది. లేదంటే ఆ సాంకేతికతకు సరిపడే మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయాలి. ఈ క్రమంలో.. రియలన్స్ జియో మరో అద్భుతానికి తెర తీస్తోంది. ఇప్పటికే అత్యంత తక్కువ ధరకే 4జీ ఫోన్‌ను తీసుకొచ్చి అందరి దృష్టిని ఆకర్షించిన రియలన్స్ జియో.. తాజాగా 5జీ ఫోన్‌ను లాంచ్ చేసేందుకు సిద్ధమవుతోంది.అదికూడా రూ. 10వేలలోనే 5జీ ఫోన్‌ను తీసుకొచ్చేందుకు రియలన్స్ సన్నాహాలు చేస్తోంది. తర్వలోనే ఈ ఫోన్ మార్కెట్లోకి రానుంది. భారత ప్రముఖ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియోతో కలిసి అమెరికాకు చెందిన సెమీకండక్టర్ సంస్థ క్వాల్ కామ్ చిప్‌సెట్ కంపెనీ ఈ కొత్త జియో 5జీ ఫోన్ అభివృద్ధి చేస్తోంది. దీని ధర సుమారుగా 99 డాలర్ల లోపు (సుమారు రూ.8,200) ఉండనుంది. గిగాబిట్ 5జీ స్పీడ్‌కు కట్టుబడి ఉన్నామని చెబుతూ.. ఈ చిప్‌లో 2 యాంటెనా 5జీ స్టాండలోన్ (ఎస్‌ఏ– 2ఆర్ఎక్స్) సొల్యూషన్ ఉందని.. దీని వల్ల ఈ ధరల విభాగంలోని 4జీ కంటే కూడా 5 రెట్ల వరకు అధిక వేగం ఉంటుందని వెల్లడించింది.ఈ ఫోన్లలో ఈ చిప్‌ను వాడటం ద్వారా ప్రపంచవ్యాప్తంగా 280 కోట్ల మందికి 5జీ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చిప్‌తో కూడిన మొదటి ఫోను ఈ ఏడాది చివరినాటికి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రారంభ స్థాయి చిప్ ఆధారిత స్మార్ట్‌ఫోన్‌ను అభివృద్ధి చేయడంతో భాగంగా రిలయన్స్ జియోతో పాటు ఇతర ఫోన్ల తయారీ కంపెనీలతో క్వాల్ కామ్ ఒప్పందం చేసుకోనున్నట్లు తెలుస్తోంది. భారత మార్కెట్లోని మిలియన్ల మంది 2జీ వినియోగదారులను నేరుగా 5జీ ఎనేబుల్డ్ స్మార్ట్‌ఫోన్‌లను అందించడానికి కొత్త చిప్‌సెట్ సాయపడుతుందని అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయంతో భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా 280 కోట్ల మంది ప్రజలకు 5జీ సేవలు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జియో, క్వాల్ కామ్ వర్గాల సమాచారం.




## ఏపీలో రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్


**తెలంగాణ వీణ, జనరల్ :**



రైలు ప్రయాణికులకు శుభవార్త. హిందూపురం–గుంతకల్లు ప్యాసింజర్ ఛార్జీలు అందుబాటులోకి వచ్చాయి. కరోనా సమయంలో ప్యాసింజర్ రైళ్లు రద్దు చేశారు. దీంతో ఎక్స్‌ప్రెస్‌గా మార్చి ఛార్జీలు పెంచారు. కరోనా తర్వాత పునరుద్ధరించి ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు వసూలు చేశారు. హిందూపురం నుంచి అనంతపురానికే రూ.55 చేశారు. గుంతకల్లుకు రూ.80 వసూలు చేశారు. రైల్వే ఉన్నతాధికారులు హిందూపురం వచ్చిన సందర్భంగా స్థానికులు వినతిపత్రాలు అందించారు. దీంతో ఎట్టకేలకు స్పందించి ప్యాసింజర్ రైలు ఛార్జీలు అందుబాటులోకి తీసుకొచ్చారు.ప్రస్తుతం హిందూపురం నుంచి అనంతపురం వెళ్లే ప్రయాణికులు రూ.30, హిందూపురం నుంచి గుంతకల్లుకు రూ.45 చెల్లిస్తే గమ్యస్థానం చేరుకోవచ్చు. దీనిపై ప్రయాణికులు రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 6.30 గంటలకు హిందూపురం నుంచి బయలుదేరిన ప్యాసింజర్ రైలు (57438) 11.35 గంటలకు గుంతకల్లు చేరుతుంది. తిరిగి సాయంత్రం 4.15 గంటలకు గుంతకల్లు నుంచి బయలుదేరిన రైలు (57437) రాత్రి 9.10 గంటలకు హిందూపురానికి చేరుతుంది.

## ఐటీఆర్ గురించి ఆదాయపు పన్ను శాఖ కీలక అప్‌డేట్..

**తెలంగాణ వీణ, జనరల్ :**




పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్ను శాఖ కొత్త హెచ్చరిక జారీ చేసింది. డిపార్ట్‌మెంట్ నుండి ఈ హెచ్చరిక అప్‌డేట్ చేయబడిన ITRకి సంబంధించింది. శాఖ తన X హ్యాండిల్‌లో పోస్ట్ చేయడం ద్వారా దీని గురించి సమాచారాన్ని కూడా ఇచ్చింది. మార్చి 31లోగా అప్‌డేట్ చేసిన ఆదాయపు పన్ను రిటర్న్‌లను ఫైల్ చేయాలని డిపార్ట్‌మెంట్‌ను కోరింది. ఏ పన్ను చెల్లింపుదారులను అప్‌డేట్ చేసిన ఐటీఆర్ రిటర్న్‌లను ఫైల్ చేయమని డిపార్ట్‌మెంట్ అడిగిందో వాటి వివరాలను తెలియజేసింది.ఈ–ధృవీకరణ పథకం కింద కేసులు గుర్తించబడిన పన్ను చెల్లింపుదారులు 2021–22 అసెస్‌మెంట్ సంవత్సరానికి మార్చి 31 లోపు అప్‌డేట్ చేసిన ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయవచ్చని ఆదాయపు పన్ను శాఖ తెలిపింది.2021–22 (FY 2020–21) మదింపు సంవత్సరానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (CBDT) దాఖలు చేసిన కొన్ని ఐటీఆర్‌లలో నమోదు చేయబడిన ఆర్థిక లావాదేవీల సమాచారానికి, డిపార్ట్‌మెంట్ వద్ద అందుబాటులో ఉన్న సమాచారానికి మధ్య వ్యత్యాసం ఉంది.2021–22 అసెస్‌మెంట్ సంవత్సరానికి రిటర్న్‌లు దాఖలు చేయని సందర్భాల్లో అధిక విలువ కలిగిన ఆర్థిక లావాదేవీల గురించి డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం ఉంటే, వాటిని కూడా పరిశీలించాలి. అటువంటి పరిస్థితిలో E–వెరిఫికేషన్ స్కీమ్–2021 కింద పన్ను చెల్లింపుదారులకు సరిపోలని సమాచారానికి సంబంధించిన సమాచారాన్ని శాఖ పంపుతోంది. ఆదాయపు పన్ను శాఖ అటువంటి పన్ను చెల్లింపుదారులను అప్‌డేట్ చేసిన ఐటీఆర్ ఫైల్ చేయమని కోరింది.

## 2100 కోట్లతో బంకర్ నిర్మిస్తున్న ఫేస్‌బుక్ అధినేత మార్క్ జుకర్ బర్గ్

**తెలంగాణ వీణ, జనరల్ :**

హవాయి ద్వీపాల్లోని మారుమూల ద్వీపమైన కవాయిలో ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ సీక్రెట్ బంకర్‌ను నిర్మిస్తున్నారా?. ఇందుకోసం ఏకంగా 260 మిలియన్ డాలర్లు(సుమారు రూ.2100 కోట్లు) వెచ్చిస్తున్నారా? అంటే ఔననే సమాధానం వస్తోంది. మార్క్ జుకర్‌బర్గ్ ఒక భారీ భూగర్భ బంకర్‌ను నిర్మిస్తున్నారని న్యూస్‌డాట్‌కామ్‌ఏయూ (news.com.au) కథనం పేర్కొంది. 2014లో కొనుగోలు చేసిన లగ్జరీ ఎస్టేట్‌లో దీనిని నిర్మిస్తున్నారని తెలిపింది. అత్యంత దుర్భేద్యంగా ఉండేలా దాదాపు దశాబ్దకాలంగా ఈ బంకర్ నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేశారని వివరించింది. 5,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో భూగర్భ బంకర్‌ను నిర్మిస్తున్నారని పేర్కొంది. ఈ బంకర్‌కు స్వయంగా విద్యుత్, ఆహారాన్ని ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం ఉందని వివరించింది. ఇందుకోసం ఏకంగా 260 మిలియన్ డాలర్లను ఖర్చుపెడుతున్నారని కథనం పేర్కొంది. ఈ బంకర్ నిర్మాణానికి సంబంధించి జుకర్‌బర్గ్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు.



బంకర్ నిర్మాణం గురించి సోషల్ మీడియా పోస్టులు పెట్టిన నిర్మాణ కార్మికులను పనిలో నుంచి తీసేసినట్టు ‘వైర్డ్’ కథనం పేర్కొంది. అక్కడ పనిచేస్తున్న కొందరు వ్యక్తులను సంప్రదించగా ఈ విషయం తెలిసిందని వెల్లడించింది. నిర్మాణానికి సంబంధించిన వివరాలను బహిరతం చేయవద్దంటూ ఒప్పందాలు కుదుర్చుకొని పనిలోకి తీసుకున్నారని, నిర్మాణ ప్రదేశంలో ఫొటో కూడా తీసే పరిస్థితిలేదని ఓ కార్మికుడి చెప్పినట్టుగా ‘వైర్డ్’ కథనం ఊటంకించింది. కాగా మార్క్ జుకర్ బర్గ్ 2014లో కొనుగోలు చేసిన ఎస్టేట్‌లలో కావాయి ఎస్టేట్ ఒకటిగా ఉంది. 2016లో క్రిస్మస్ వేడుకలను ఇక్కడే సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ ఫొటోలను సోషల్ మీడియాలో కూడా పంచుకున్న విషయం తెలిసిందే.

ఈ ఎస్టేట్ 1,400 ఎకరాల్లో విస్తరించింది. ఇక కావాయి ద్వీపంలో 73,000 మంది జనాభా నివసిస్తున్నారు. హాలీవుడ్ బ్లాక్ బాస్టర్ సినిమాలు ‘పైరేట్స్ ఆఫ్ ది కరీబియన్’, ‘జురాసిక్ పార్క్’ సినిమాలను ఇక్కడే తెరకెక్కించడం గమనార్హం. 19వ శతాబ్దం చివరలో చెరకు సాగు కోసం వలస వచ్చిన చైనీస్, ప్యూర్టోరికన్, ఫిలిప్పైన్ వలసదారులు ఇక్కడ ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారని ‘న్యూయార్క్ పోస్ట్’ కథనం పేర్కొంది.





## ఆ హీరోతో సినిమా చేయనని చెప్పిన సౌందర్య..

తెలంగాణ వీణ , సినిమా :

టాలీవుడ్ ఇండస్ట్రీలో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు ఎస్వీ కృష్ణ రెడ్డి. ఎన్నో సూపర్ హిట్ సినిమాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు ఆయన. కేవలం దర్శకుడిగానే కాదు, హీరోగా , నిర్మాతగా, మ్యూజిక్ డైరెక్టర్ గా , రచయితగా ఇలా చాలా పాత్రలు పోషించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఫ్యామిలి సినిమాలకు కృష్ణారెడ్డి పెట్టింది పేరు. అప్పట్లో కృష్ణారెడ్డి సినిమా వస్తుందంటే ఖచ్చితంగా ఫ్యామిలీ మొత్తం కలిసి చూడొచ్చు అనే టాక్ వినిపిస్తుంది. రొటీన్ కథలతో ప్రేక్షకులకు బోరు కొట్టించకుండా ఎన్నో వైవిధ్యమైన కథలతో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించారు ఈ సీనియర్ దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన కొబ్బరిబోండం అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యారు కృష్ణారెడ్డి. అక్కడి నుంచి 2023లో ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు అనే సినిమా వరకు ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్నారు.స్టార్ హీరోయిన్ సౌందర్యను ఇండస్ట్రీకి పరిచయం చేసింది కృష్ణారెడే .. ఆయన దర్శకత్వంలో వచ్చిన రాజేంద్రుడు గజేంద్రుడు సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టారు సౌందర్య. ఆతర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్ లో మాయలోడు, నెంబర్ వన్, టాప్ హీరోలాంటి సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. అయితే కృష్ణ రెడ్డి ఓ సినిమా ఆఫర్ ఇస్తే మాత్రం సౌందర్య నో చెప్పారట.. నేను చేయను అని చెప్పారట సౌందర్య. అసలు విషయం ఏంటంటే.. కృష్ణ రెడ్డి కెరీర్ లో బిగెస్ట్ హిట్ గా నిలిచిన సినిమాల్లో యమలీల సినిమా ఒకటి.అలీ హీరోగా నటించిన ఈ సినిమా బిగెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. చావు నుంచి అమ్మను కాపాడుకునే ఓ కొడుకు కథతో సినిమా తెరకెక్కించారు కృష్ణారెడ్డి. ఈ సినిమాలో సెంటిమెంట్, ఎమోషన్స్, సంగీతం ప్రతిఒక్కరి హృదయాన్ని కదిలించింది. అయితే ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడు చాలా మంది స్టార్ హీరోలు కృష్ణారెడ్డికి ఫోన్ చేసి అలీ తో సినిమా ఏంటి..? మేము నటిస్తాం అని అడిగారట. దానికి కృష్ణారెడ్డి లేదు నేను అలీతోనే సినిమా చేస్తా అని చెప్పారట. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా నటించాలని సౌందర్యను కోరారట కృష్ణారెడ్డి. అయితే ఆమె నేను ఇప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తున్నాను. మంచి మంచి ఆఫర్స్ వస్తున్నాయి. అలీతో నటించడం కుదరదు అని చెప్పేసిందట. దానికి ఓకే చెప్పిన కృష్ణారెడ్డి ఆ పాత్రకు ఇంద్రజాను ఎంపిక చేశారట. ఆతర్వాత సౌందర్య చాలా ఫీల్ అయ్యిందట. తన తండ్రితో కృష్ణారెడ్డికి ఫోన్ చేయించి క్షమాపణలు చెప్పిందట.. ఇదే విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో కృష్ణారెడ్డి తెలిపారు.



## శర్వానంద్ నుంచి మరో ప్రామిసింగ్ సినిమాగా “మనమే”

తెలంగాణ వీణ , సినిమా :




టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోస్ లో టాలెంటెడ్ హీరో శర్వానంద్ కూడా ఒకడు. మరి మరి టాలీవుడ్ ఎన్నో ఎంటర్టైనెర్స్ ని అందించిన శర్వానంద్ ఇప్పుడు మరిన్ని ఆసక్తికర ప్రాజెక్ట్ లని అయితే చేస్తున్నాడు. మరి ఈ చిత్రాలో తన కెరీర్ 35వ చిత్రంపై తన బర్త్ డే కానుకగా అయితే మేకర్స్ ఇప్పుడు బ్యూటిఫుల్ అప్డేట్ ని అందించారు.ఒక ప్లెజెంట్ మోషన్ పోస్టర్ టీజర్ కట్ తో “మనమే” అంటూ టైటిల్ ని లాక్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. మరి ఇందులో పెయింటింగ్ రోల్ పట్టుకొని శర్వానంద్ అలాగే పక్కనే ఓ చిన్ని బాబు కనిపిస్తున్నారు. దీనితో ఈ సినిమా మంచి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ అన్నట్టుగా అర్థం అవుతుంది.అలాగే టీజర్ లాస్ట్ లో శర్వానంద్ సహా హీరోయిన్ కృతి శెట్టి కూడా కనిపించింది. మరి ఇద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ కూడా ఉండేలా ఉందని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కిస్తుండగా ట్రెండింగ్ మ్యూజిక్ డైరెక్టర్ హీషం అబ్దుల్ వాహద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## వచ్చే వారం వైజాగ్‌కి రామ్ చరణ్..

తెలంగాణ వీణ , సినిమా :



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ఇటీవల గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అనంత్ అంబానీ– రాధిక మర్చంట్ ప్రీ వెడ్డింగ్ వేడుకలకి సతీసమేతంగా హాజరయ్యారు. ఇప్పుడు ఆయన హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. అయితే శంకర్ డైరెక్షన్‌లో చరణ్ చేస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్‌లో చరణ్ తిరిగి జాయిన్ అవ్వబోతున్నారు.

వైజాగ్‌లో

తాజా అప్‌డేట్ ప్రకారం రామ్ చరణ్ మార్చి 15 నుంచి ప్రారంభమయ్యే తదుపరి షూటింగ్ షెడ్యూల్‌లో జాయిన్ అవ్వబోతున్నారు. ఇందుకోసమే ఆయన వైజాగ్‌కి వెళ్లనున్నారు. రామ్ చరణ్‌తో పాటు నవీన్ చంద్ర సహా మిగిలిన నటీనటులు కూడా ఈ షెడ్యూల్‌లో భాగం కానున్నారు.ఇక గేమ్ ఛేంజర్‌లో బాలీవుడ్ హీరోయిన్ కియారా అద్వానీ చరణ్‌కి జోడీగా నటిస్తుంది. అంజలి, శ్రీకాంత్, ఎస్‌జే సూర్య ఇతరులు ముఖ్యమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. భారీ బడ్జెట్‌తో దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

అవమానించారంటూమరోవైపు సోషల్ మీడియాలో రామ్ చరణ్ రెండు రోజులుగా ట్రెండింగ్‌లో ఉన్నారు. అంబానీ ఈవెంట్‌లో ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకి ఖాన్ త్రయంతో (సల్మాన్, షారుక్, ఆమిర్) కలిసి చరణ్ స్టెప్పులు వేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకి డ్యాన్స్ చేయడానికి రామ్ చరణ్‌ని షారుక్ ఖాన్ స్టేజ్ మీదకి ఆహ్వానించిన విధానం పెద్ద దుమారం రేపింది. “ఇడ్లీ వడా సాంబార్ రామ్ చరణ్ ఎక్కడ?” అంటూ షారుక్ ఖాన్ పిలిచిన వీడియో బయటికి రావడంతో చరణ్ ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. బాలీవుడ్ బాద్ షా అని పిలిచే షారుక్‌కి కనీస సంస్కారం లేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. తోటి యాక్టర్‌కి గౌరవం ఇవ్వలేని వ్యక్తి సూపర్ స్టార్ అవుతారా అంటూ ఏకిపారేస్తున్నారు. సౌత్ ఇండియాపై బాలీవుడ్‌కి ఎప్పుడూ చిన్న చూపేనని ఈ సంఘటనతో ఇది మరోసారి నిరూపణ అయిందంటూ నెటిజన్లు కూడా తిడుతున్నారు. అయితే షారుక్ ఫ్యాన్స్ మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నారు. చరణ్ అంటే షారుక్‌కి చాలా ఇష్టమని కావాలంటే ఈ వీడియోలు చూడండి అంటూ పాత వీడియోలు కొన్ని పోస్ట్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో తనకి ఇష్టమైన యాక్టర్ చరణ్ అంటూ షారుక్ చెబుతున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కానీ షారుక్ వేసిన ఆ ఒక్క డైలాగ్‌తో తెలుగు ఆడియన్స్ చేతిలో ట్రోలింగ్‌కి గురవుతున్నారు.

## 9 భాషల్లో ఉపేంద్ర సినిమా రిలీజ్..




తెలంగాణ వీణ , సినిమా :

దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత కన్నడ హీరో ఉపేంద్ర మళ్లీ మెగాఫోన్ పట్టుకున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో యూఐ సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ‘ట్రోల్’ సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో ఉపేంద్ర ఏదో వింత ప్రపంచాన్ని సృష్టించబోతున్నాడని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. ఇక వారి క్యూరియాసిటీనీ పెంచేస్తూ ఈ సినిమా గురించి ఓ క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది.

**9 భాషల్లో రిలీజ్**

ఈ చిత్రాన్ని చాలా గ్రాండ్‌గా భారీ ఎత్తున రిలీజ్ చేయాలని ఉపేంద్ర భావిస్తున్నారు. ఐదు భారతీయ భాషలతో పాటు నాలుగు అంతర్జాతీయ భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుందట.ఫ్రెంచ్, స్పానిష్, జర్మన్, ఇటాలియన్ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఈ మేరకు సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. మరి దీనిపై ఉపేంద్ర ఏమైనా రియాక్ట్ అవుతారేమో చూడాలి.లహరి ఫిల్మ్స్, వీనస్ ఎంటర్‌టైనర్స్ బ్యానర్లపై జీ మనోహరన్, కేపీ శ్రీకాంత్ మద్దతుతో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రాన్ని సంగీతం అందిస్తున్నారు. ఇప్పటివరకూ తన కెరీర్‌లో 10కి పైగా సినిమాలను ఉపేంద్ర డైరెక్టర్ చేశారు. అలానే 60కి పైగా చిత్రాల్లో యాక్ట్ చేశారు. పలు సినిమా పాటలకి లిరిక్స్ కూడా రాశారు. ఇలా వైవిధ్యమైన తన టాలెంట్‌తో ప్రతిసారి ఏదో కొత్తగా ట్రై చేస్తూ ఉంటారు ఉపేంద్ర. గతంలో యూఐ చిత్రం గురించి చాలా ధీమాగా చెప్పారు ఉపేంద్ర. “చాలా ఏళ్ల తర్వాత యూఐ అనే సినిమాకి దర్శకత్వం వహిస్తున్నాను. నా స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ టేస్ట్ ఎలా ఉంటుందో ఆడియన్స్ చూస్తారు. నన్ను నమ్మండి ఒకవేళ మీకు ఈ సినిమా అర్థమైతే కనుక మీరే పెద్ద సూపర్‌స్టార్” అంటూ ఉపేంద్ర ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

**కబ్జా**

ఇక గతేడాది ఉపేంద్ర నటించిన పాన్ ఇండియా మూవీ ‘కబ్జ’ ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఆర్ చంద్రు దర్శకత్వం వహించిన ఈ చిత్రం తెలుగు, కన్నడ, మలయాళం, తమిళ్‌తో పాటు హిందీ భాషల్లో కలిపి 4000కు పైగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ అయింది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్స్ కిచ్చా సుదీప్, శివ రాజ్‌కుమార్ కూడా కీలక పాత్రలు చేశారు. కానీ సినిమా మాత్రం విజయం సాధించలేదు. కేజీఎఫ్ రేంజ్‌లో సినిమా ఉంటుందని ప్రచారం జరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం నిర్మాతలకి నష్టం తెచ్చింది.

## ‘వార్-2’లో రహస్య గూఢచారిగా ఎన్టీఆర్?

తెలంగాణ వీణ , సినిమా :



‘యంగ్ టైగర్’ ఎన్టీఆర్ సరికొత్త పాత్ర పోషించబోతున్నాడా? బాలీవుడ్ సినిమా ‘వార్–2’లో సీక్రెట్ ఏజెంట్ పాత్రలో అలరించనున్నాడా?.. అంటే ఔననే అంటున్నాయి సినీ వర్గాలు. రహస్య గూఢచారిగా నటించబోతున్నాడని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. భారత్‌కు చెందిన సీక్రెట్ ఏజెంట్‌గా ఈ పాత్ర పాజిటివ్‌గా ఉంటుందని తెలుస్తోంది. కాగా వార్–2 మూవీలో ఎన్టీఆర్ నటించబోతున్నాడని నిర్ధారణ అయినప్పటికీ క్యారెక్టర్‌పై సస్పెన్స్ వీడలేదు. ఈ సమయంలో ఈ వార్త సినీ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. కాగా త్వరలో ఎన్టీఆర్ ఈ సినిమాలో షూటింగ్‌లో పాల్గొనబోతున్నాడు. హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ‘వార్ 2’ మల్టీస్టారర్ మూవీ. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ నటిస్తున్నాడు. ఈ సినిమాని ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. ‘వార్ 2’ సినిమా వచ్చే ఏడాది ఆగస్టు 14న విడుదల కానుంది.

## “పుష్ప 2” సాంగ్ లీక్? క్లారిటీ ఇదే

తెలంగాణ వీణ , సినిమా :

పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రశ్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం “పుష్ప 2 ది రూల్” మరి ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు యూనిట్స్ వారీగా శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఈ చిత్రం ఈ చిత్రం మొదటి పార్ట్ నుంచి కూడా పలు లీక్స్విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. అయితే లేటెస్ట్ గా సినిమా సాంగ్ లీక్ అయిపోయింది అంటూ ఓ సాంగ్ బిట్ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ నడుమ వైరల్ అవుతుంది.అయితే దీనిపై క్లారిటీ ఏమిటంటే అసలు ఇది అఫీషియల్ సాంగ్ కాదనే తెలుస్తుంది. ఇప్పుడు ఏదైతే వైరల్ అవుతుందో అది కేవలం ఫ్యాన్ మేడ్ సాంగ్ అని ఇది ఒరిజినల్ సాంగ్ కాదని మిగతా కొందరు ఫ్యాన్స్ నే చెప్పుకుంటున్నారు. అయితే ఒక్కటి మాత్రం నిజం అని చెప్పాలి. దేవిశ్రీప్రసాద్ అందిస్తున్న మ్యూజిక్ కోసం మాత్రం ఫ్యాన్స్ సహా పాన్ ఇండియా ఆడియెన్స్ కూడా చాలా ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ అవైటెడ్ సీక్వెల్ ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తుండగా ఈ ఆగస్ట్ 15న గ్రాండ్ గా సినిమా రిలీజ్ కాబోతోంది.

